కష్టపడ్డారు.. కొలువు కొట్టారు

- అత్యధికంగా నిరుపేదలే
- కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

శంకరపట్నం: హరికిషన్

ప్రత్యూష (కొత్తగట్టు)

హుజూరాబాద్‌టౌన్: కార్తీక్‌సంజయ్

హుజూరాబాద్‌టౌన్: సమ్మేట గీతాంజలి

హుజూరాబాద్‌టౌన్: శనిగరం సౌజన్య

తల్లిదండ్రులతో పరకాల మహేశ్ (వంకాయగూడెం)

శంకరపట్నం, అక్టోబర్ 5: పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో శంకరపట్నం మండలానికి చెందిన యువత సత్తా చాటారు. బుధవారం సాయంత్రం పోలీస్ కానిస్టేబుల్ (టీఎస్ఎస్‌పీ) ఫలితాలు వెలువడ్డాయి. వీరిలో కేశవపట్నం గ్రామానికి చెందిన తిప్పబత్తిని హరికిషన్, బొజ్జ అర్జున్, బొజ్జ రాజు, ఎండీ షకీల్ ఉండగా, కొత్తగట్టుకు చెందిన మొకిరాల ప్రత్యూష, ఆముదాలపల్లికి చెందిన బత్తుల ప్రణయ్, వంకాయగూడెం గ్రామానికి చెందిన పరకాల మహేశ్, కరీంపేట్‌కు చెందిన మ్యాకల శ్రీనివాస్, రాపెల్లి ప్రవీణ్‌కుమార్ (ఎగ్లాస్‌పూర్), తదితరులు కానిస్టేబుళ్లుగా సెలెక్ట్ అయ్యారు. వీరిలో ఎక్కువ మంది యువకులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడం గమనార్హం. హరికిషన్ తండ్రి వీరస్వామి మండల కేంద్రంలోని ఓ సెలూన్‌లో పని చేస్తున్నాడు. బొజ్జ అర్జున్, బొజ్జ రాజు తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ కొడుకులను చదివించారు. వంకాయగూడెం గ్రామానికి చెందిన మహేశ్ తల్లిదండ్రులది ఇదే పరిస్థితి. తండ్రి వీరస్వామి రోజూ వారీ కూలీ పనుల చేస్తూ ఇద్దరు కొడుకులను చదివించాడు. ఇక ఆముదాలపల్లికి చెందిన బత్తుల రవి-తార దంపతులు సైతం కూడా తమ కుమారుడు ప్రణయ్‌ని కూలీ పనులు చేస్తూ చదివించిన వారే కావడం గమనార్హం. అలాగే కొత్తగట్టు గ్రామ సర్పంచ్ మొకిరాల కిషన్‌రావు కుమార్తె మొకిరాల ప్రత్యూష కూడా కానిస్టేబుల్‌గా ఎంపికైంది. ఇంతకు ముందు వెలువడిన ఎస్ఐ ఫలితాలలో ఈమె రెండు మార్కులతో ఎస్ఐ అవ కాశం కోల్పోయింది. ఈసారి పట్టుదలతో చదివి కానిస్టేబుల్ జాబ్‌కు సెలెక్ట్ అయింది. ఉన్నత చదువులు చదివి పట్టుదలతో ప్రిపేర్ అయి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన వీరు మండల యువతకు స్ఫూర్తిగా నిలిచారు. వీరిని పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

సైదాపూర్, అక్టోబర్ 5: ఇటీవల వెలుబడిన కానిస్టేబుల్ ఫలితాల్లో మండలవాసులు సత్తాచాటారు. ఎల్లాస్‌పూర్ గ్రామానికి చెందిన పాశం రాఘవరెడ్డి, రాపల్లి ప్రవీణ్ సివిల్ కానిస్టేబుల్‌గా ఎన్నికయ్యారు. బూడిదపల్లికి చెందిన దొనికెన సాయికృష్ణ, దొనికెన అక్షర, దొనికెన ప్రత్యూష ఆకునూర్‌కు చెందిన పోగుల స్నేహాంజలి, రాంచంద్రాపూర్‌కు చెందిన కొయ్యడ ప్రసన్న కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. మండలానికి చెందిన యువతీ యువకులు పోలీస్ ఉద్యోగాలు సాధించడంపై పలువురు అభినందనలు తెలిపారు.

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 5: కానిస్టేబుల్ ఫలితాల్లో హుజూరాబాద్‌కు చెందిన పలువురు అత్యంత ప్రతిభ కనబరిచి ఉద్యోగాలను కైవసం చేసుకున్నారు. హుజూరాబాద్ మండలం చెల్పూర్‌కు చెందిన శనిగరం సౌజన్య సివిల్ విభాగంలో ఎంపిక కాగా, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సమ్మేట గీతాంజలి ఏఆర్ విభాగంలో ఎంపికైంది. హుజూరాబాద్‌కు చెందిన గోధుమల కార్తీక్‌సంజయ్ కానిస్టేబుల్‌గా, మోటపోతుల వినీత్ ఎస్‌పీఎఫ్ నుంచి సిటీ పోలీస్‌గా ఎంపికయ్యాడు. అలాగే ఇందిరానగర్‌కు చెందిన తూముల నాగిని సివిల్ కానిస్టేబుల్‌గా, అనిల్, హరీశ్, శేషు, హాకీ సంజయ్, కన్నయ్య కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. గ్రామస్తులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

గన్నేరువరం రూరల్, అక్టోబర్ 5: కానిస్టేబుల్ ఫలితాల్లో మండలంలోని యువకులు ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించారు. గుండ్లపల్లికి చెందిన అజయ్, యస్వాడకు చెందిన దానవేణి వినయ్ కానిస్టేబుల్ గా తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు. అలాగే యస్వాడకు చెందిన వడ్లూరి రాజేశ్ ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. మండల కేంద్రానికి చెందిన కొట్టే సాయికృష్ణ, మైలారం గ్రామానికి చెందిన తోట మౌనిక సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. కాగా మౌనిక, సాయికృష్ణ అక్కాతమ్ముళ్లు. ప్రస్తుతం గ్రూప్ 1, 2 పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించడంపై వీరిని పలువురు అభినందించారు.

వీణవంక, అక్టోబర్ 5: కిష్టంపేటకు చెందిన మాదాసు హరీశ్‌పేటల్ కానిస్టేబుల్‌కు ఎంపిక కాగా తన్నీరు హరీశ్‌రావు టీం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అప్పని హరీశ్‌వర్మ, సభ్యులు అతడిని సన్మానించారు. గురువారం కిష్టంపేటకు వెళ్లి చిన్ననాటి స్నేహితుడు మాదాసు హరీశ్‌పటేల్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు పొందుతూ యువతరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీహెచ్‌ఆర్ టీం కమిటీ సభ్యులు తోకల తిరుపతిరెడ్డి, కాట్రేపుల అజయ్, పెరుగు సంతోశ్, రామిడి వేణుగోపాల్‌రెడ్డి, నామని మల్లేశ్ పాల్గొన్నారు.

కిష్టంపేటలో కానిస్టేబుల్‌గా ఎంపికైన హరీశ్‌పటేల్‌ను సన్మానిస్తున్న తన్నీరు హరీశ్‌రావు టీమ్

రెడ్డిపల్లిలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన పోతుల నవత, శ్రావణ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ రేణుకాతిరుపతిరెడ్డి, సర్పంచ్ పోతుల నర్సయ్య

నేడు బతుకమ్మ చీరల పంపిణీ

చిగురుమామిడి, అక్టోబర్ 5: బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న చీరలను నేడు మండల కేంద్రంలోని రైతువేదికలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ చిప్ప నరేందర్ తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, ఎంపీపీ కొత్తవినీతా శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మండలంలోని 17 గ్రామాలకు గానూ 27 చౌక ధరల దుకాణాల నిర్వాహకుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

పాఠశాలకు ప్రాజెక్టర్, సౌండ్‌బాక్స్ బహూకరణ

గన్నేరువరం రూరల్, అక్టోబర్ 5: మండలంలోని చీమలకుంటపల్లి ప్రాథమిక పాఠశాలకు గురువారం గ్రామానికి చెందిన దానబోయిన రామయ్య(సైంటిస్ట్) రూ.25,800 విలువ గల ప్రొజెక్టర్, సౌండ్ బాక్స్ బహూకరించారు. సైంటిస్ట్ రామయ్యకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్ర రేఖ, ఉపసర్పంచ్ జంగిటి ప్రకాశ్, దానబోయిన లక్ష్మయ్య, బామండ్ల రవీందర్, కుసుంబ నవీన, పంచాయతీ కార్యదర్శి అజయ్, హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, ఎస్ఎంసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా గురుకులాల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 5: వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో మహాత్మా జ్యోతిబాపూలే సొసైటీ గేమ్స్ నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 16 పాఠశాలలు, కళాశాలలు ఉండగా, అండర్-19 విభాగంలో హుజూరాబాద్(వీణవంక) కళాశాల విజేతలుగా నిలిచారు. హైజంప్‌లో మొదటి బహుమతి, షార్ట్‌పుట్‌లో రెండో బహుమతి, 400 మీటర్స్‌లో మొదటి బహుమతి, 800 మీటర్స్‌లో మొదటి బహుమతి, 1500 మీటర్స్‌లో తృతీయ బహుమతి, రిలే 4x100 మీటర్స్‌లో తృతీయ బహుమతి, కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించి ప్రతిభ కనబరిచారు. అండర్ -14 విభాగంలో వాలీబాల్‌లో మొదటి, ద్వితీయ బహుమతులు, 200 మీటర్స్‌లో ద్వితీయ బహుమతి, 600 మీటర్స్‌లో మొదటి బహుమతి సాధించారు. విద్యార్థులను పిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్, డిప్యూటీ వార్డన్ శ్వేత, లైబ్రరీయన్ కిషోర్‌కుమార్, పీఈటీ భరత్‌కుమార్ అభినందించారు.

మహాత్మా జ్యోతిబాపూలే సొసైటీ గేమ్స్‌లో ప్రతిభ కనబర్చిన హుజూరాబాద్ విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పీడీలు

పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు

ఇందుర్తిలో పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది

చిగురుమామిడి, అక్టోబర్ 5: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహించారు. గ్రామాల్లోని రోడ్లపై చెత్తాచెదారాన్ని, మురుగు కాలువలను శుభ్రం చేశారు. చెత్తను ట్రాక్టర్లలో డంపింగ్‌యార్డ్‌కు తరలించారు. దోమల నివారణకుగాను బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కాగా గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎంపీడీవో నర్సయ్య పరిశీలించారు.

శ్రీచైతన్య కళాశాలలో ఫార్మసీ ఓరియంటేషన్ డే

మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి

తిమ్మాపూర్ రూరల్,అక్టోబర్ 5: మండలంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన బీఫార్మసీ ఫార్మా ఎండీ విద్యార్థులకు అవగాహన కోసం గురువారం ఓరియంటేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఫార్మసీలో విద్యను అభ్యసించిన తమ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అందుకున్నారని తెలిపారు. ఫార్మసీ రంగంలో విద్యను అభ్యసించాల్సిన అవసరాన్ని, ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి రామనర్సింహారెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ అప్పారావు, కళాశాల హెచ్‌వోడీలు డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ రవీందర్, రాంప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన సదస్సు

శంకరపట్నం, అక్టోబర్ 5: మండలంలోని ముత్తారం గ్రామంలో కేశవపట్నం టీజీబీ శాఖ నాబార్డ్ సౌజన్యంతో, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ నాగేంద్ర మాట్లాడారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో అధిక వడ్డీ లాభాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ వినియోగదారులు ఎవరూ ఆర్థిక మోసాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్మార్ట్ ఫోన్ వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ భద్రతపై తీసుకోవాల్సిన ఉత్తమ పద్ధతులు, ఆర్థిక మోసాలపై, డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. టీజీబీ, నాబార్డ్, ఆర్‌బీఐ పథకాలను వివరించారు. పంట రుణమాఫీపై రైతులకు అవగాహన కల్పించారు. సదస్సులో ముత్తారం సర్పంచ్ పంజాల రేణుక, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

న్యాయ సలహాదారుడిగా పిట్టల దేవదాసు నియామకం

చిగురుమామిడి, అక్టోబర్ 5: మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన న్యాయవాది పిట్టల దేవదాసును మత్స్య కార్మిక సేవా సమితి హుస్నాబాద్ నియోజకవర్గ న్యాయ సలహదారుడిగా నియమించినట్లు ఉమ్మడి జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి న్యాయ సలహదారుడు పిట్టల భూమేశ్ ముదిరాజ్ తెలిపారు. ఈమేరకు ఉత్తర్వుల కాపీని దేవదాసుకు అందజేసినట్లు తెలిపారు. ముదిరాజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రగతి మత్స్య కార్మిక జిల్లా సేవా సమితి అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియామకం చేపట్టినట్లు భూమేశ్ తెలిపారు. వీరి నియామకంపై ముదిరాజ్ మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి జిల్లా మీడియా ఇన్‌చార్జి నెల్లి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతనంగా నియామకమైన దేవదాసు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముది రాజుల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా నన్నారు. నియామకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్ల పంపిణీ

శంకరపట్నం, అక్టోబర్ 5: మండలంలోని రాజాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. తాడికల్ యూత్ సభ్యులు హన్మాండ్ల సాయిచరణ్, అన్నపూర్ణ 40 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. వీరిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం నూతి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.